# పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష



ఆసిఫాబాద్ : కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి, కేటీఆర్ సేవాసమితి రాష్ట్ర నాయకుడు అజ్జు తదితరులు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి
- పార్టీలో భారీగా చేరికలు
- గ్రామాల్లో కొనసాగుతున్న ప్రచారం

రెబ్బెన, నవంబర్ 6: బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ విజయ బీజేపీ పార్టీకి, సభ్యత్వానికి రాజీనామా చేసి కోవ లక్ష్మి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చుసి బీఆర్ఎస్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, గోలేటి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు జనక్ ప్రసాద్ లు ఉన్నారు.

**• కోవ లక్ష్మి నాయకత్వంలోనే పని చేస్తా**

రెబ్బెన, నవంబర్ 6:బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి నాయకత్వంలోనే పని చేసి కోవ లక్ష్మి గెలుపు కోసం కృషి చేస్తానని గోలేటి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సయ్యద్ అసీఫ్ అలీ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కి రాజీనామా చేసి ఆదివారం రాత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి సమక్షంలో పార్టీలో చేరగా సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్యామ్‌నాయక్ బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పారని, ఇది సరైన పద్ధతి కాదని దీనిని ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి నాయకత్వంలో బీఆర్ఎస్‌లోనే ఉంటానని సయ్యద్ అసీఫ్ అలీ తెలిపారు.

**• మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంది**

ఆసిఫాబాద్,నవంబర్ 6: మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. సోమవారం మైనార్టీల కోసం ప్రవేశ పెట్టిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను కేటీఆర్ సేవా సమితి రాష్ట్ర నాయకుడు అజ్జుతో కలిసి తన నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైనార్టీల సంక్షేమం కోసం ఆలోచించి, అనేక పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అజ్జు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మైనార్టీల కోసం ప్రవేశ పెట్టిన పథకాలే మళ్లీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ కేటీఆర్ సేవా సమితి నాయకులు, మైనార్టీ నాయకులు, అన్సార్, ఇర్ఫా న్ ,వసీం, జాకీర్, ఎంఐఎం నాయకులు సల్మాన్, అలీ పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్‌లో చేరిక**

ఆసిఫాబాద్,నవంబర్ 6 : పట్టణంలోని బజార్‌వాడికి చెందిన బాలేశ్ సోమవారం మైనార్టీ నాయకుడు నిసార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణ, జమీల్, ఇస్మాయిల్, మహబూబ్ తదితరులు ఉన్నారు.

**• బీఆర్ఎస్ ప్రచార హోరు..**

ఆసిఫాబాద్,నవంబర్6: బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార హోరు కొనసాగుతున్నది. సోమవారం జిల్లా కేంద్రంలోని ఉస్మానియా మసిద్ ఏరియాలో సీనియర్ నాయకుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ ప్రచారంలో భాగంగా వాల్‌పోస్టర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమ న్, హైమద్,సాలం తదితరులు పాల్గొన్నారు.

**• కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం**

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 6 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సల్మాన్ ఖాన్ స్పష్టం చేశారు. సోమవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాలతో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ యూనిట్ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కోవ లక్ష్మికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ అలీ, అజీముద్దీన్,కలాం అన్సారీ, ఫైసల్ ఫజల్, షాహ్బాజ్, నసీర్, ఇర్ఫా న్, ఇలియాస్,అహ్మద్ పాల్గొన్నారు.

• వాంకిడి,నవంబర్6: మండలంలోని ఇందాని, నవేగాం, సమెల, ఖామన, బెండార, జైత్పూర్, బోర్ద, జంబుల్దర, కిరాట్ ,మాచిగూడ,లాంజన్ వీర,పిప్పర్ గోంధీ గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, జడ్పీటీసీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్పంచ్ బండే తుకారాం,ఖమాన ఎంపీటీసీ హిర్రే ప్రవీణ్, సింగిల్ విండో చైర్మన్ జబోరే పెంటు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**• కోవలక్ష్మిని గెలిపించాలని విస్తృత ప్రచారం**

రెబ్బెన నవంబర్ 6: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి కోవ లక్ష్మి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే కార్మిక క్షేత్రం గోలేటిటౌన్‌షిప్ కార్మిక కాలనీలో సోమవారం రాత్రి టీబీజీకేఎస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాం సంజీవ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్ గౌడ్, ఎంపీటీసీలు పెసరి మధునయ్య, సంఘం శ్రీనివాస్, రాము, సర్పంచ్‌లు పోటు సుమలత, బొమ్మినేని అహల్య దేవి, చెన్న సోమశేఖర్, ఉప సర్పంచ్ రవీందర్, మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాశ్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ పర్లపల్లి వనజ, మాజీ వైస్‌చైర్మన్ కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, గోలేటి గ్రామ సర్పంచ్ పోటు సుమలత, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, పీఏసీఎస్ డైరెక్టర్ కడతల మల్లయ్య, టీబీజీకేఎస్ జీఎం కమిటీ మెంబర్లు మారిన వెంకటేశ్వర్లు, మాంతు సమ్మయ్య, కార్యాలయ ఇన్‌చార్జి వంగ మహేందర్‌రెడ్డి, నాయకులు తిరుపతి, బోంగు వెంకటేశ్, ఓరం కిరణ్, దేవేందర్, హరిసింగ్, సత్యనారాయణ పలువురు ఉన్నారు. బీఆర్ఎస్ నాయకులు మోడెం చిరంజీవిగౌడ్ , బొమ్మినేని శ్రీధర్, వినోద్ జైస్వాల్, జుమ్మిడి ఆనంద్‌రావు, గోగర్ల రాజేశ్, పల్లె రాజేశ్వర రావు, మన్యం పద్మలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**• కారు గుర్తుకే ఓటు వేయండి**

సిర్పూర్(యు), నవంబర్6: కారుగుర్తుకు ఓటు వేయాలని గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావ్ ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని చప్రి, సోముగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఆత్రం ప్రకాశ్,నాయకులు నాగేశ్వర్‌రావు, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

**• సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష**

తిర్యాణి, నవంబర్ 6: సీఎం కేసీఆర్ ప్రవేశపేట్టిన సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీ చైర్‌పర్సన్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి చేసిన అభివృద్ధే బీఆర్ఎస్‌కి శ్రీరామ రక్ష అని సిర్పూర్(యు)జడ్పీటీసీ కోవ అరుణ అన్నారు. సోమవారం మండలంలోని మాణిక్యపూర్, కొలంగూడ, హస్నూర్, భీంపూర్, గొందపూర్, గొందుగూడ గ్రామాల్లో ఇంటింటా గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కోవ లక్ష్మిని గెపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**• ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం**


కెరమెరి, నవంబర్6: మండలంలో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. సోమవారం ఎంపీపీ మోతీరాం,వైస్ ఎంపీపీ కలాం ఝరి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమలను ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెందోర్ జలపతిరావు, షేక్ యునూస్, యూసుఫ్, మహిబూబ్, సోము, రఫీక్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**• కాంగ్రెసు అధికారంలోకి వస్తే..**
**తెలంగాణను ఢిల్లీకి తాకట్టు పెడుతారు: కోవలక్ష్మి**


నార్నూర్,నవంబర్ 6 :కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని ఢిల్లీకి తాకట్టు పెడుతారని బీఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అన్నారు. సోమవారం నార్నూర్ మండలంలోని మలంగి, లంబాడతండా, గోండుగూడ, ఎస్సీ గూడల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి బొట్టు పెట్టి గ్రామంలోకి ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇక్కడ మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు, రైతులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



రెబ్బెన : కోవ లక్ష్మి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కుసుమ విజయ



వాంకిడి: ఖమానలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నార్నూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

**కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్ 6 :జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలకు జరగనున్న శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ ఆర్డీవో సురేశ్‌తో కలిసి శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహనాలు, కోసం సంబంధిత అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఐదు కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్న ఓటర్ల కోసం అదనపు పోలింగ్ కేంద్రాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని తిర్యాణి మండలం మందగూడ పోలింగ్ కేంద్రం నుంచి బుగ్గగూడ, భీంజిగూడ, తాటి మాదర హాబిటేషన్లతో కలిపి బుగ్గగూడ పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సిర్పూర్ నియోజకవర్గంలో సిర్పూర్ టి మండలంలోని హుడ్కిల్ పోలింగ్ కేంద్రం నుంచి ఇటిక్యాల పహాడ్ గ్రామాన్ని తొలగించి ఇటిక్యాల్ పహాడ్‌లో అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు కు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'సభను జయప్రదం చేయాలి'



సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు,అభ్యర్థి కోవలక్ష్మి

ఆసిఫాబాద్,నవంబర్6: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 8న నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. సోమవారం సభ ఏర్పాట్లను అభ్యర్థి కోవలక్ష్మి, సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు, మర్సుకోల సరస్వతితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిందని గుర్తు చేశారు. సీఎం సభకు నియోజవర్గం నుంచి 50 వేల మందితో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు వెంకటేశ్వర్లు,నాయకులు రాజేశ్వర్, గోపాల్‌నాయక్, కిష్టయ్య పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్రం సూరు వర్ధంతి

జైనూర్, నవంబర్ 6: మండలంలోని జంగాంలో 'జల్ జంగల్ జమీన్' కోసం పోరాటం చేసిన కుమ్రం భీంకు కుడి భుజంగా ఉండి పోరాటంలో పాల్గొన్న కోలాం వీర రత్నకు కుమ్రం సూరు వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి నివాళులర్పించారు. సర్పంచ్ కుమ్రం శ్యామ్ రావు, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ యాదవ్ , కోలాం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టెకం వసంత్ రావు, సంఘం మండలాధ్యక్షుడు ఆత్రం రాజు, జిల్లా కార్యదర్శి సిడం రాజు, సంఘం సలహాదారులు సిడం రామారావు, ఆత్రం బాలేరావు, నాయకులు పాల్గొన్నారు.